# మీడియా సంస్థల్ని కిలోమీటర్ల లోపలికి తొక్కుతా అన్నది మరిచారా?

- **బీబీసీ వ్యవహారంలో హరీశ్‌రావు కామెంట్లపై కిషన్ రెడ్డి ఫైర్**



**న్యూఢిల్లీ, వెలుగు :** తమకు వ్యతిరేకంగా రాస్తున్నారంటూ మీడియా సంస్థలపై నిషేధం విధించి ముప్పుతిప్పలు పెట్టిన కల్వకుంట్ల కుటుంబం నుంచి పత్రికా స్వేచ్ఛ విషయంలో నీతులు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీబీసీ సంస్థపై ఐటీ రైడ్స్‌పై రాష్ట్ర మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు చేసిన కామెంట్లపై ఆయన స్పందించారు. గురువారం ఢిల్లీలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమం తర్వాత కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'మీడియా సంస్థలను గొయ్యితీసి కిలోమీటర్ల లోపలికి తొక్కుతా అన్నది మరిచారా...? పత్రికాస్వేచ్ఛను కాలరాసిన కల్వకుంట్ల కుటుంబం చేసే పనులు, వారి వ్యవహార శైలి ఎలా ఉంటాయో తెలంగాణ సమాజానికి తెలుసు' అని అన్నారు. కేంద్రం ఎక్కడా మీడియా సంస్థలపై దాడులు చేయడం లేదని, అది బీఆర్ఎస్ పార్టీకి అలవాటైన పని అని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కుటుంబం పత్రికాస్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో దేశ పర్యాటక రంగంలో కొత్త మార్పులు తీసుకువస్తున్నామని కిషన్‌రెడ్డి చెప్పారు. పర్యాటకులను ఆకట్టుకునేలా డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.

# India turning into spiritual tourism state, says Kishan

NARENDER PULLOOR | DC
HYDERABAD, FEB. 16

Union tourism and culture minister G. Kishan Reddy on Thursday asserted that the Narendra Modi-led government at the Centre is developing spiritual tourism across the country in a big way since 2015 by introducing several schemes such as PRASHAD (National Mission on Pilgrimage Rejuvenation and Spiritual and Heritage Augmentation Drive) and Swadesh Darshan, among others.

Speaking to the media in New Delhi on Thursday, the minister stated that 76 projects totaling ₹5,315 crore were approved under the Swadesh Darshan scheme, which was launched with a specific focus on integrated development of theme-based tourist destinations in the nation. The development of spiritual tourism was based on key themes with focus on heritage, Himalayas, and coastal regions, among others.



G. Kishan Reddy

The ministry is collaborating with the ministry of environment, forest, and climate change to promote ecotourism and wildlife travel, has funded several projects under the Swadesh Darshan Scheme, and is working with the ministers of home and external affairs to simplify the visa process to make travel easier.

For the first time, the PRASHAD project was introduced to provide services to pilgrims travelling to spiritual destinations, including last mile connectivity. A total of 45 projects with a combined expenditure of ₹1,586 crore have been sanctioned since the scheme's commencement in 2015.

Further, he added that the scheme has been updated as Swadesh Darshan 2.0 with the goal of creating sustainable tourist destinations throughout the nation, and that 50 locations have been chosen for this scheme.

He added that the tourism ministry was collaborating with the road transport and highways ministry to improve road connectivity to various tourist destinations apart from adequate amenities. The tourism ministry sanctioned 59 routes under Regional Connectivity Scheme (RCS) UDAN-3 to provide better connectivity to important tourist places, including historical sites, he stated.

# పత్రికా స్వేచ్ఛ గురించి మాకు నీతులు చెప్పొద్దు



మన తెలంగాణ/ హైదరాబాద్: ప్రతికా స్వేచ్ఛ గురించి తమకు నీతులు నేర్పనవసరం లేదని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బీబీసి సంస్థపై ఐటీ దాడుల నేపథ్యంలో విపక్ష నేతలు కొందరు అర్ధర హిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎక్కడా మీడియా సంస్థలపై దాడులు చేయడం లేదన్నారు. తెలంగాణలో పత్రికా స్వేచ్ఛను ఓ పార్టీ నేతలు ఎలా కాలరాశారో సమాజానికి తెలుసన్నారు. ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తున్న నేతలు పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. గురువారం ఢిల్లీలో టూరిజం గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లోగో, టీజర్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. మొదటిసారిగా టూరిజం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను కేంద్ర ప్రభుత్వం మే 17 నుంచి 19 వరకు నిర్వహించబోతుందని చెప్పారు.

# మేం ఎవరిపైనా దాడులు చేయట్లేదు

**• మంత్రి హరీష్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్**

**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** టీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబం నుంచి పాఠాలు నేర్చుకునే స్థితిలో తాము లేమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీబీసీపై ఐటీ దాడులతో దేశ ప్రతిష్ట దిగజారుస్తున్నారన్న హరీష్ రావు వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. గురువారం ఢిల్లీ అశోక హోటల్‌లో జరిగిన టూరిజం ఇన్ మిషన్ మోడ్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, మీడియా సంస్థలపై నిషేధం విధించిన వారు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. తమకు వ్యతిరేకంగా రాస్తున్నారంటూ తెలంగాణలో వివిధ మీడియా సంస్థలపై నిషేధం విధించి ముప్పుతిప్పలు పెట్టిన కల్వకుంట్ల కుటుంబం పత్రికా స్వేచ్ఛ విషయంలో తమకు నీతులు బోధించాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# పర్యాటకాభివృద్ధితో పురోగతి

**• తొలిసారి టూరిజం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ • ఢిల్లీలో మే 17నుంచి 19 వరకు సదస్సు • లోగో టీజర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** ప్రపంచంలో ఏ దేశానికీ లేనన్ని రకాల పర్యాటక (సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక, హరిత, వెల్ నెస్, వ్యవసాయ పర్యాటకం) అనువైన రంగాలు భారతదేశానికి ఉన్నాయని, అదే మన ప్రధాన బలమని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. సమీప భవిష్యత్తులో భారత్ ప్రపంచ పర్యాటక కేంద్రంగా విరాజిల్లడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత 8 ఏళ్లుగా దేశంలో పర్యాటక రంగాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, దాని ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణను ఢిల్లీలోని హోటల్ అశోకలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. మొదటిసారి టూరిజం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో మే 17 నుంచి 19 వరకు జరగనున్న పర్యాటక సదస్సు లోగో టీజర్‌ను ఆయన ఆవిష్కరించారు.